జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
## ఖమ్మం
శనివారం | 31 | జనవరి | 2026 ◆ పేజీలు : 4

## నామినేషన్ కేంద్రాలను తనిఖీ చేసిన కల్లూరు సబ్ కలెక్టర్



**కల్లూరు జనవరి 30 ప్రజాజ్యోతి :** కల్లూరు మూడో రోజు కొనసాగిన నామినేషన్ ప్రక్రియను కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్ శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికారులందరూ నిబంధనల ప్రకారం విధులు నిర్వహించాలని సూచించారు అభ్యర్థులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా నామినేషన్ ప్రక్రియ సజావుగా పూర్తి చేయాలని, అభ్యర్థుల కొరకు ఏర్పాటు చేసిన హెల్ప్ డెస్క్ల అధికారులకు అభ్యర్థుల పత్రాలను పరిశీలించి అవగాహన కల్పించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా శాఖల అధికారులు మున్సిపాలిటీ కమిషనర్ రామ్ దుర్గారెడ్డి ఎన్నికల స్పెషల్ ఆఫీసర్ బి చలపతిరావు మేనేజర్ నందిశెట్టి నాగేశ్వరరావు వార్డు ఆఫీసర్స్ మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.



# కుష్టు వ్యాధి రహిత సమాజ నిర్మాణమే ధ్యేయం

- కుష్టు వ్యాధి మందులతో పూర్తిగా నయమవుతుంది
- కుష్టు వ్యాధిగ్రస్థులపై వివక్ష చూపొద్దు
- మహాత్మాగాంధీ మార్గదర్శకాలు పాటించడమే వారికిచ్చే ఘన నివాళి
- జాతీయ కుష్టు వ్యాధి నిర్మూలన కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్

### జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

**ఖమ్మం ప్రతినిధి ప్రజాజ్యోతి :** కుష్టు వ్యాధి రహిత సమాజ నిర్మాణమే ధ్యేయంగా ప్రతిఒక్కరు తమవంతు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో చేపట్టిన జాతీయ కుష్టు వ్యాధి నిర్మూలన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. ముందుగా మహాత్మా గాంధీ వర్ధంతి ని పురస్కరించుకుని జిల్లా కలెక్టర్, మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జాతిపిత మహాత్మాగాంధీ మార్గదర్శనంలో నడవడమే ఆయానకిచ్చే ఘన నివాళి అన్నారు. మహాత్మా గాంధీ ని ఒక జర్నలిస్ట్ మీ జీవితం ద్వారా ఏం చెప్పదల్చుకున్నారు అని అడుగగా, నా జీవితమే ఒక సందేశమని

మిగతా 2 లో...





## మూడో రోజు వాడి వేడిగా నామినేషన్ల పరంపర

**20 వార్డులకు 159 మంది అభ్యర్థులు నామినేషన్లు వేశారు..**

**కల్లూరు, జనవరి: 30 ప్రజాజ్యోతి :** కల్లూరు మున్సిపాలిటీలో వాడేవిడిగా సాగిన నామినేషన్ పరంపరలో మూడో రోజు 83 మంది అభ్యర్థులు నామినేషన్లు వేశారు. కల్లూరు మున్సిపాలిటీలో 20 వ వార్డుల గాను బుధవారం నామినేషన్ ఏ ఒక్కరు వేయక పోగా గురువారం 76 మంది కౌన్సిలర్ అభ్యర్థులు, శుక్రవారం 83 మంది కౌన్సిలర్ అభ్యర్థులు నామినేషన్లు దాఖలా చేశారు. అభ్యర్థులు నామినేషన్ల



మిగతా 2 లో...

## ముగిసిన మండల స్థాయి సీఎం ట్రోఫీ ఆటల పోటీలు

- విజేతలకు బహుమతి ప్రధానోత్సవం వేడుకలో పాల్గొన్న ఎంపీడీవో ఎంఈఓ



**కల్లూరు, జనవరి: 30 ప్రజా జ్యోతి** కల్లూరు మండల పరిధిలోని 23 గ్రామ పంచాయతీల ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల క్రీడాకారులు మొత్తం 200 మంది పాల్గొన్నారు. ఇందులో భాగంగా నిర్వహించిన ఆటల పోటీలు వాలీబాల్, కోకో, కబడ్డీ, అట్లాంటిక్స్,యోగ, కరాటే ల పోటీలలో అత్యంత ప్రతిభ కనబరిచిన క్రీడాకారులకు నియోజకవర్గస్థాయి ఆటల పోటీలకు ఎంపిక చేయటం జరిగింది. ఈ ప్రారంభ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రధానోపాధ్యాయులు

మిగతా 2 లో...

## ఉసిరికాయలపల్లిలో దొంగల బీభత్సం

- అర్థరాత్రి రోజుకొక ఇంట్లో దొంగతనానికి ప్రయత్నిస్తున్న వైనం.



**కారేపల్లి, జనవరి 30, ప్రజా జ్యోతి:** సింగరేణి మండల పరిధిలోని ఉసిరికాయలపల్లి గ్రామ పంచాయతీలో గత కొద్ది రోజులుగా గుర్తు తెలియని దొంగలు గ్రామస్తులను భయభ్రాంతులకు గురి చేస్తున్నారు. కిరాణా షాపులు, ఇంట్లో ఎవరు లేని ఇల్లులను ఎంపిక చేసుకొని అర్ధరాత్రి ఇంటి తలుపులను, కిటికీలను పగలగొట్టి ఇంట్లోని సామాన్లు ఎత్తుకెళ్తున్నారు. అదేవిధంగా కిరాణా షాపులనే టార్గెట్ చేసి షాపు తాళాలు

మిగతా 2 లో...

## మూడో రోజు వాడి వేడిగా నామినేషన్ల పరం పర

(మొదటి పేజీ తరువాయి...)

స్కూటీని ఎదుర్కోవడానికి ఆఖరి రోజున రెండో దఫా నామినేషన్లను స్వీకరణ కేంద్రాల్లో రిటర్నింగ్ అధికారులకు సమర్పించారు. మున్సిపాలిటీలో మండల ప్రజా పరిషత్ కార్యాలయ ఆవరణలో రైతు వేదిక, స్త్రీ శక్తి భవనాలలో 20 వార్డుల కౌన్సిలర్ల అభ్యర్థుల కు ఒక్కచోటే నామినేషన్ కేంద్రాలు ఏర్పాటు చేయటంలో అభ్యర్థులకు నామినేషన్ ప్రక్రియ వేగవంతంగా జరిగాయి. మున్సిపాలిటీ కమిషనర్ రామ్ దుర్గా రెడ్డి, ఎన్నికల స్పెషల్ ఆఫీసర్ బి. చల పతిరావు పర్యవేక్షణలో వార్డ్ ఆఫీసర్స్ హెల్ప్ డెస్క్ ల ద్వారా అభ్యర్థులకు తగిన పత్రాల వెరిఫికేషన్ లో సహాయంతో మూడో రోజులు నామినేషన్ ఎటు వంటి సమస్యలు లేకుండా ప్రశాంతంగా ముగిసింది. ఆఖరి రోజున నామి నేషన్లు సమయానికి మున్సిపాలిటీలో 20 వార్డుల్లో నామినేషన్లు వేసిన అభ్య ర్థులు పార్టీల వారీగా కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థులు 65, బి ఆర్ ఎస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థులు 66, భారత జనతా పార్టీ కౌన్సిలర్ అభ్యర్థులు 15, బీఎస్పీ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థులు 3, జనసేన పార్టీ కౌన్సిలర్ అభ్యర్థులు 4, సిపిఐ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి 1, స్వతంత్ర అభ్యర్థులు 7 మంది కౌన్సిలర్ గా నామినేషన్లు వేశారు.

## ఉసిరికాయలపల్లిలో దొంగల బీభత్సం

(మొదటి పేజీ తరువాయి...)

పగలగొట్టి షాపులో ఉన్నటువంటి అన్ని వస్తువులను ఎత్తుకెళ్తున్నారు. దొంగలు సమ్మక్క సారలమ్మ జాతరకు భక్తులు మొక్కులు చెల్లించడానికి వెళ్లిన వారి ఇండ్లను ఆసరా చేసుకుని దొంగతనాలకు పాల్పడుతున్నారు. గ్రామస్తులు ఇంటిని వదిలిపెట్టి సమ్మక్క సారలమ్మ జాతరకు వెళ్లడానికి భయ పడుతున్నారు. ప్రస్తుతం గ్రామంలో జరుగుతున్న పరిణామాలకు భయభ్రాం తులకు గురవుతున్నారు. గ్రామస్తులు పోలీస్ శాఖ వారిని తక్షణమే స్పందించి ఇలాంటి సంఘటనలు జరగకుండా చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

## ముగిసిన మండల స్థాయి సీఎం ట్రోఫీ ఆటల పోటీలు

(మొదటి పేజీ తరువాయి...)

షకీలా భాను, కల్లూరు తహసిల్దార్ పులి సాంబశివుడు,మండల గ్రామ అభి వృద్ధి అధికారి డి.చంద్రశేఖర్ ఎంఈఓ పత్తిపాటి. నివేదిత, కల్లూరు మండల వ్యాయామ ఉపాధ్యాయులు వ్యాయామ దర్శకులు క్రీడా శిక్షకులు పాల్గొని క్రీడా కార్యక్రమాన్ని విజయవంతం చేయటం జరిగినది.ఈ రోజు వచ్చినటు వంటి అందరి క్రీడాకారుల కు కల్లూరు మున్సిపల్ కమిషనర్ మున్సిపాలిటీ కల్లూరు వారు ఉచిత భోజన వసతి ఏర్పాటు చేయటం జరిగినది. ఈ కార్య క్రమం నిర్వహణ బాధ్యతలను నిర్వహణ కార్యదర్శి పిడి బోడా. భీమా, తులసి, వ్యాయామ ఉపాధ్యాయులు రాధాకృష్ణ కే. అప్పారావు, స్టేడియం కోచులు టీ గౌతమ్ రెడ్డి, నంద్యాల గోపాలరావు, జి. శ్రీనివాస్, గ్రౌండ్ మెన్ నాగబాబు, నిర్వహణ కార్యదర్శి పసుపులేటి. వీర రాఘవయ్య. క్రీడాలకు న్యాయ నిర్ణయా లుగా వ్యవహరించి క్రీడలను విజయవంతం చేశారు.

## నిరుపేద కుటుంబాలకు నిత్యావసరాల వితరణ



**సత్తుపల్లి జనవరి30(ప్రజా జ్యోతి )** ఉపాధి లేక ఇబ్బంది పడుతున్న ఓ నిరు పేద కుటుంబానికి సత్తుపల్లి ప్రాంతానికి చెందిన సుధా హెర్బల్ చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్, సనాతన ఆయుర్వేద వైద్యురాలు డాక్టర్ కొనకల్ల సుధారాణి అండగా నిలిచారు. శుక్రవారం ఆ కుటుంబానికి నెలకు సరిపడా నిత్యవస రాలు అందించారు.. పట్టణానికి చెందిన రాజీవ్ కాలనీ లో సత్యవతి అనే ఆమె అనారోగ్యంతో మంచాన పడి పూట గడవటం కష్టమైంది మరో కుటుంబం గోపి సింగ్ ఫిట్స్ వ్యాధి వల్ల పనికి వెళ్లలేని స్థితిలో ఉన్నాడు ఇతను వృత్తిరీత్యా దినసరి కార్మికుడు. కొద్దిరోజులుగా సరైన పని లేక ఇంటి వద్ద ఉంటున్నాడు. పూట గడవడం కూడా కష్టమైపోతోంది. అతడికి భార్య, ఐదు గురు పిల్లలు ఉన్నారు. ఈ నేపథ్యంలో వీరి పరిస్థితి తెలుసుకున్న సుధారాణి శుక్రవారం ఈ రెండు కుటుంబాలకు బియ్యం, నెలకు సరిపడా నిత్యవసరాలు అందించి తన దాతృత్వాన్ని చాటుకున్నారు. ఈ విధంగా నిత్యవసర సరుకులు పంపిణీ చేయడం పట్ల పలువురు ఆమెను అభినందిస్తున్నారు.

# కుష్టు వ్యాధి రహిత సమాజ నిర్మాణమే ధ్యేయం

(మొదటి పేజీ తరువాయి...)

మహాత్మా గాంధీ అన్నారని తెలిపారు. ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొని,వివ క్షకు గురై ఎన్నో అవమానాలకు మహాత్మా గాంధీ గురయ్యారని అన్నారు. ఒక తెల్ల జాతీయుడు, మహాత్మా గాంధీ ని జాతి వివక్ష తో రైలు నుండి గెంటి వేసినప్పుడు, సత్యా నికి, న్యాయానికి మహాత్మా గాంధీ పోరాడారన్నారు. ఉప్పు సత్యాగ్రహం, దండి సత్యాగ్రహం లాంటి ఎన్నో ఉద్య మాలతో హింసకు తావులేకుండా, అహింసా మార్గంలో స్వాతంత్ర్యాన్ని సాధించారన్నారు. కుష్టు రోగులకు సమాజంలో వివక్ష,ఎదుర్కొంటున్న సమస్యలు గుర్తించి, వారికి ఆరోగ్యం,సమాజంలో వివక్ష తొల గించే విధంగా సబర్మతి ఆశ్రమంలో మహాత్మా గాంధీ సేవాలందించార న్నారు.కుష్టు వ్యాధి ఎవరి తప్పు కాదని, బాధితులను వివక్షకు గురిచే యవద్దని కలెక్టర్ అన్నారు.మందు లతో పూర్తిగా నయమయ్యే జబ్బని, కుష్టు రోగులకు సహాయంగా నిలవా లని అన్నారు. కుష్టు వ్యాధికి పూర్తి ఉచి తంగా చికిత్స అందిస్తున్నామని, 12 నెలలు మందులు వాడితే పూర్తిగా నయమవుతుందని తెలిపారు.కుష్టు వ్యాధి లక్షణాలు, మచ్చలు ఏర్పడిన పుడే, వెంటనే దగ్గర్లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వెళ్లాలన్నారు. జిల్లాలో గుర్తించిన 74 మంది కుష్టువ్యాధిగ్రస్థుల ఉచిత చికిత్స అంది స్తున్నామన్నారు.అనుమానిత ప్రతిఒ క్కరికి పరీక్షలు చేయాలన్నారు. స్పర్శ కుష్టు వ్యాధి ప్రచార కార్యక్రమాన్ని 30 జనవరి నుండి 13 ఫిబ్రవరి వరకు నిర్వహించనున్నట్లు కలెక్టర్ అన్నారు.కుష్టు రహిత సమాజ నిర్మాణం, వ్యాప్తిని అడ్డుకోవడం, వ్యాధిగ్రస్తులపై ఉన్న కళంకాన్ని తొల గించి, వారికి గౌరవప్రదమైన జీవ నాన్ని అందించడమే లక్ష్యంగా వెళ్ళా లన్నారు. కుష్టు వ్యాధిపట్ల ప్రజల్లో పెద్దఎత్తున అవగాహన కల్పించాల న్నారు. గ్రామస్థాయిలో సర్పంచ్ అధ్య క్షతన గ్రామసభలు నిర్వహించి ప్రజ లకు అవగాహన కార్యక్రమాలు చేయాలన్నారు.కార్యక్రమంలో కుష్టు వ్యాధి నిర్మూలనకై అధికారులు, సిబ్బందిచే వాగ్దానం చేయించారు.ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య అధి కారి డా.రామారావు,డిసిహెచ్ఎస్ డా.రాజశేఖర్,అదనపు వైద్య ఆరోగ్య అధికారి డా. చందు నాయక్, ఉప జిల్లా వైద్య అధికారి డా. వేణు మనో హర్, కలెక్టరేట్ ఏవో కె.శ్రీనివాస రావు, వైద్యాధికారులు, వైద్య, ఆరోగ్య శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## తెలుగు ఒలంపిడ్ ప్రతిభా పరీక్షలో టాలెంట్ స్కూల్ విద్యార్థుల ప్రతిభ





**సత్తుపల్లి జనవరి30(ప్రజా జ్యోతి )** లిటిల్ చాంప్స్ ఎడ్యూ అకాడమీ వారు ఆంధ్ర ప్రదేశ్, తెలంగాణ రాష్ట్రస్థాయి తెలుగు ఒలంపియాడ్ ప్రతిభా పరీక్షలో స్థానిక సత్తుపల్లి టాలెంట్ స్కూల్ విద్యార్థులకు గోల్డ్ మెడల్, ప్రశంసా పత్రాలు అందు కున్నారని,కళాశాల కరస్పాండెంట్ పులి శ్రీనివాసరావు శుక్రవారం తెలియజే శారు. టాలెంట్ స్కూల్ విద్యార్థి ముప్పాళ్ళ కావ్య, షేక్ ఆస్పియా, నక్క భవిష్య కృష్ణ జాగృతి లకు గోల్డ్ మెడల్ మరియు ప్రశంస పత్రం బహుమతులుగా అందుకోవడం జరిగిందని, అదేవిధంగా సుమారు 35 మంది విద్యార్థులకు ప్రశంసా పత్రాలు అందుకున్నారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ మాట్లాడుతూ విద్య తో పాటు వివిధ రకాల నైపుణ్యాలను విద్యార్థులకు నేర్పించి,భవిష్యత్తులో అన్ని వాటిపై అవగాహన కల్పించేందుకు మెరుగైన విద్యను అందిస్తున్నామని అన్నారు. విజేతలను టాలెంట్ స్కూల్ స్కూల్ ఇంచార్జ్ శంకర్ ,మరియు ఉపాధ్యాయ బృందం అభినందించారు.

## రెండు చెట్ల నామినేషన్ రెండు చోట్ల వేసిన ఇందుమతి



**ఖమ్మం వైరా: జనవరి 30 ప్రజా జ్యోతి** వైరా మున్సిపాలిటీ చైర్ పర్సన్ అభ్యర్థి రేసులో ఉన్న పువాళ్ళ ఇందుమతి రెండు సెట్ల నామినేషన్ తో శుక్రవారం రెండు వార్డుల్లో నామినేషన్ వేయటం జరిగింది, 11 జనరల్ వార్డులో నామి నేషన్ వేశారు. 15 జనరల్ మహిళ వార్డులో కూడా నామినేషన్ వేశారు. సిపి ఐతో పొత్తులో భాగంగా 15 వార్డు సిపిఐ కి పోతే, 11వ వార్డులో పోటీ చేయ డానికి అవకాశంగా రెండు వార్డుల్లో నామినేషన్ వేశారు. మున్సిపల్ చైర్ పర్సన్ అభ్యర్థి రేసులో ఉన్న పువాళ్ళ ఇందుమతి రెండు వార్డుల్లో నామినేషన్ వేశారు. మాజీ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పువాళ్ళ దుర్గాప్రసాద్ నామినే షన్ విషయంలో జాగ్రత్తలు తీసుకున్నారు. కాంగ్రెస్ పార్టీలో వర్గపోరు ఉన్న విషయం అందరికి తెలిసిందే, నాయకుల మధ్య లుకలుకలు, టిఆర్ఎస్ కి అస్త్రంగా మారకముందే, వర్గాల మధ్య ఉన్న వ్యత్యాసాలను ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క పావులు కదుపుతున్నట్టు తెలిసింది. ఆయన పర్యవేక్షణలో జరుగుతున్న ఎన్నికలు కావడంతో, భట్టి ఆదేశాలతో స్థానిక ఎమ్మెల్యే మాలోతు రామ్ దాస్ నాయక్ , జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నూతి సత్యనా రాయణ పరిష్కరించాలని ఆదేశాలు అందినట్టు తెలిసింది. ఒకవైపు బొర్ర రాజశేఖర్ సతీమణితో పాటు ఆయన తల్లి కూడా నామినేషన్ వేశారు. ఈ క్రమంలో 20 వార్డులలో బొర్రా మనుషులను నింపారు. కాంగ్రెస్ పార్టీ నుండి విరివిగా నామినేషన్లు వచ్చినప్పటికీ పరిశీలన తర్వాత హస్తం గుర్తు ఎవరికి వస్తుందో వేచి చూడాలి, గుర్తు రాని వాళ్ళు పార్టీకి వ్యతిరేకంగా పని చేస్తే మూల్యం తప్పదని కాంగ్రెస్ అధిష్టానం హెచ్చరిస్తుంది.

## పాఠశాల విద్యార్థులకు స్పర్శ,లెప్రసీ పై అవగాహన

**సత్తుపల్లి జనవరి30(ప్రజాజ్యోతి ):** పట్టణంలోని అయ్యగారి పేట యుపిఎస్ పాఠశాలలో జాతీయ కుష్టు వ్యాధి నిర్మూలన కార్యక్ర మంలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం జనవరి 30 నుండి డిసెంబర్ 13 వరకు చేపట్టిన స్పర్శ,లెప్రసీ అవగాహన కార్యక్రమాన్ని విద్యార్థులకు వివరించారు. ఈ సందర్భంగా హెల్త్ అసిస్టెంట్ శ్రీనివాసరావు మాట్లాడుతూ కుష్టు వ్యాధి అంటరానిది కాదని,అలానే అంటువ్యాధి కాదని, గాంధీజీ వర్ధంతి నాడు కుష్టు వ్యాధి నిర్మూలనకు తమవంతు కృషి చేస్తామని వాగ్దానం చేస్తూ కుష్టి వ్యాధిగ్రస్తులకు దూరంగా ఉండకుండా,వారితో ప్రేమతో నడుచుకుంటూ వారికి చికిత్స అందేలా మన వంతు సాయం చేయాలని కుష్టు వ్యాధి ఆరు నెలల లోనే నయమవుతుందని,శరీరంపై వచ్చే మచ్చలు వచ్చినా, కాళ్లు చేతులు తిమ్మిర్లు పట్టినా,దగ్గరలోని ప్రభుత్వ హాస్పటల్లో చూయిం చుకుంటే చేతులు, కాళ్లు వంకర్లు పోకుండా జాగ్రత్త పడవచ్చు అంటూ విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం కృష్ణవేణి, ఆశా వర్కర్లు, ఉపాధ్యాయులు చిన్నారులు ఉన్నారు.



# ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలో మూడో డివిజన్ కాంగ్రెస్ పార్టీ రెబల్ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేసిన కొమరగిరి సత్యవతి సుమన్

- మూడవ డివిజన్ అభ్యర్థిగాగా కొమరగిరి సత్యవతి సుమన్ గెలుపు లాంచనమే



ఖమ్మం రూరల్ ప్రతినిధి (ప్రజా జ్యోతి ):ఖమ్మం జిల్లా పాలేరు నియోజకవర్గ పరిధిలో గల ఏదులాపురం మున్సిపాలిటీ మూడో డివిజన్ కాంగ్రెస్ పార్టీ రెబల్ అభ్యర్థిగా కొమరగిరి సత్యవతి సుమన్ నామినేషన్ దాఖలు చేశారు ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలో మూడో డివిజన్ నాయుడుపేట ప్రాంతం కొమరగిరి సత్యవతిసుమన్ ప్రజలతో మమేకమైతు నిత్య ప్రజలకు అందుబాటులో ఉంటూ అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించారు మూడవ డివిజన్ నాయుడుపేట కౌన్సిలర్ బీసీ మహిళ కావడంతో కాంగ్రెస్ పార్టీ ఆశవహుల సంఖ్య ఎక్కువగా ఉంది కాంగ్రెస్ పార్టీ నుంచి మరొకరు నామినేషన్ దాఖలు చేశారు కానీ కొమరగిరి సత్యవతి సుమన్ రాజకీయ జీవితంలో ఆధ్యాత్మిక ఉత్సవాలలో ప్రజా సేవలో ముందున్నారు ప్రజలకు ఏ సమస్య వచ్చినా ఆపద వచ్చిన ఆదుకునే మనస్తత్వం కలవారు దీంతో నాయుడుపేట ప్రాంతంలో కొమరగిరి సత్యవతి సుమన్ అంటే ఒక బ్రాండ్ గా పేరు ఉన్నది గత రాజకీయ జీవితంలో ఎలాంటి మచ్చలేని నేత గా పేరు తెచ్చుకున్నారు గతంలో అధికార పార్టీ ఏలాంటి ప్రలోభాలు పెట్టిన తను నమ్ముకున్న పార్టీ కోసం తనపై నమ్మకం ఉంచిన ప్రజల కోసం పనిచేశారు కొమరగిరి సత్యవతిసుమన్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అయితే గెలుపు ఏకపక్షం గా ఉంటుందన్న టాక్ సైతం వచ్చేసింది మూడోవ డివిజన్ నాయుడుపేట ప్రాంతంలో గ్రామంలో కొమరగిరి సత్యవతి సుమన్ గెలుపు నల్లేరు పై నడకేనని రాజకీయ నాయకులు రాజకీయ విశ్లేషకులు సైతం అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు కానీ అధిష్టానం ఎవరి వైపు మొగ్గు చూపుతుందో వేసి చూడాల్సిన పరిస్థితి నాయుడుపేట లో ఉంది అని విశ్లేషణలు భావిస్తున్నారు నామినేషన్ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు గుండ మల్లయ్య సూద గాని జగదీష్ లక్ష్మీనారాయణ రవికుమార్ శ్రీరాములు దావా శీను షేక్ సాజిదా దామోదర్ సాయికిరణ్ కార్యకర్తలు అభిమానులు బంధువులు తదితరులు పాల్గొన్నారు.

## నారాయణ పాఠశాల (జమ్మిబండ) విద్యార్థులకు నాసా కిట్ల పంపిణీ

- ముఖ్య అతిథిగా డాక్టర్ జి. వాల్య




ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :ఖమ్మం నగరంలోని జమ్మిబండ నారాయణ పాఠశాలలో 'నాసా' (NASA) ఆస్పిరెంట్స్ కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో విద్యార్థులకు సైన్స్ కిట్లను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమానికి ఏజీఎం రాంకీ మరియు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల బాటనీ అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ జి. వాల్య ముఖ్య అతిథిగా విచ్చేసి విద్యార్థులకు కిట్లను అందజేశారు.ఈ సందర్భంగా డాక్టర్ జి. వాల్య మాట్లాడుతూ విద్యార్థులు చిన్నతనం నుంచే శాస్త్రీయ దృక్పథాన్ని అలవర్చుకోవాలని పిలుపునిచ్చారు.అంతరిక్ష పరిశోధనల పట్ల ఆసక్తి ఉన్న విద్యార్థులను ప్రోత్సహించేందుకు నారాయణ విద్యాసంస్థలు తీసుకుంటున్న ఈ చొరవ అభినందనీయమని కొనియాడారు . మొక్కల జీవశాస్త్రానికి , అంతరిక్ష పరిశోధనలకు ఉన్న సంబంధాన్ని (ఆస్ట్రోబోటనీ) వివరిస్తూ భవిష్యత్తులో విద్యార్థులు గొప్ప శాస్త్రవేత్తలుగా ఎదగాలని ఆకాంక్షించారు.అంతరిక్ష విజ్ఞానం మరియు పరిశోధనల ప్రాముఖ్యతపై డాక్టర్ వాల్య విద్యార్థులకు దిశానిర్దేశం చేశారు .నాసా వెళ్లాలని ఆకాంక్షించే విద్యార్థులకు వారి ప్రయోగాలకు ఉపయోగపడే ప్రత్యేక కిట్లను పంపిణీ చేశారు .నారాయణ పాఠశాల చొరవ విద్యార్థులలో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికితీయడానికి ఇలాంటి అంతర్జాతీయ స్థాయి ప్రోగ్రామ్స్ దోహదపడతాయని పాఠశాల యాజమాన్యం తెలిపింది . ఈ కార్యక్రమంలో పాఠశాల ఆర్ ఐ క్రాంతి కుమార్ , ప్రిన్సిపాల్ రేఖ ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## భారీ ర్యాలీగా కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో ఎన్నికల్లో నామినేషన్ దాఖలు చేసిన నూకల రామ్మోహన్ రెడ్డి



ఖమ్మం రూరల్ ప్రజా జ్యోతి:రాష్ట్ర రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆశీస్సులతో క్యాంపు కార్యాలయ ఇంచార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి సూచనలతో ఏదులాపురం మున్సిపాలిటీ 28వ వార్డు కౌన్సిలర్ గా నూకల రామ్మోహన్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీలో ఈరోజు నామినేషన్ దాఖలు చేశారు. ఆయన పార్టీ శ్రేణులతో భారీ ర్యాలీగా డప్పు వాయిద్యాలతో ఆంజనేయ స్వామి ఆశీస్సులు అందుకొని జలగం నగర్ ఎంపీడీవో ఆఫీస్ నందు 28వ వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రజా పాలనలో ప్రతి ఒక్క పేదవాడికి న్యాయం జరుగుతుందని పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గారి మంత్రి పరిపాలనలో ఖమ్మం జిల్లా ఏదులాపురం మున్సిపాలిటీని నెంబర్ వన్ స్థానంలో అభివృద్ధి పథంలో నడిపిస్తానని మంత్రిగారు హామీ ఇచ్చారని ఆయన తెలిపారు. 28వ వార్డు అభివృద్ధి కోసం ప్రజల సంక్షేమం కోసం ప్రజలకు ఏ అవసరమైన నిరంతరం అందుబాటులో ఉంటానని సంక్షేమ ఫలాలు అందరికీ అందే విధంగా తోడ్పాటునందిస్తానని ఆయన తెలిపారు. 28వ వార్డు లోని ప్రజలు తమ అమూల్యమైన ఓటును కాంగ్రెస్ పార్టీ హస్తం గుర్తుపై వేసి అఖండ మెజార్టీతో గెలిపించాలని ఆయన అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు పార్టీ నాయకులు భూక్య సురేష్ నాయక్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు , వందలాదిమంది కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన పురపాలక నామినేషన్ల ఘట్టం




ఖమ్మం జనవరి 30 ప్రజా జ్యోతి:వైరా పురపాలక పోరులో నామినేషన్ల ఘట్టం పూర్తయింది. శుక్రవారం చివరి రోజు ఎక్కువ సంఖ్యలో 128 నామినేషన్లు దాఖలు అయ్యాయి. మూడు రోజుల్లో వచ్చిన నామినేషన్లు సంఖ్య 190 కాగా వివిధ పార్టీలకు చెందిన అభ్యర్థులతో పాటు ఇండిపెండెంట్ అభ్యర్థులు కూడా ఉన్నారు. పరిశీలన అనంతరం బరిలో నిలిచే అభ్యర్థులు ఎందరో నేడు తేలన ఉంది.

## వైరా పురపాలక బరిలో వైసీపి అభ్యర్థి




ఖమ్మం వైరా: జనవరి 30 ప్రజా జ్యోతి :వైరా పురపాలక బరిలో వైసీపీ పార్టీ నుండి యువ నాయకుడు షేక్ ఖాన్ మీరా ఎనిమిదో వార్డ్ నుండి బరిలో నిలిచారు. ఆయన శుక్రవారం తన అనుచరులతో స్థానిక తాసిల్దార్ కార్యాలయం చేరుకొని రెండు చెట్లు నామినేషన్ పత్రాలను ఆర్ ఓకి అందించారు. ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ, తనను కౌన్సిలర్ గా గెలిపిస్తే వార్డు అభివృద్ధి కోసం పనిచేస్తానని వార్డు ప్రజలకు అందుబాటులో ఉంటానని ఖాన్ మీరా అన్నారు. ఆయన వెంట వైసీపీ శ్రేణులు, యువకులు ఉన్నారు.

## పండితాపురం లో ఘనంగా జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతి



కామేపల్లి ప్రజా జ్యోతి :జాతి పిత మహాత్మా గాంధీ గారి వర్ధంతి కార్యక్రమం పం డితాపురం గ్రామంలో ఘనంగా చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలోసర్పంచ్ ధరావత అనురాధ గారు మరియు ఉప సర్పంచ్ మేకల మల్లికార్జున రావు గారు గ్రామ శాఖ అధ్యక్షులు దండిగల శబరినాథ్ జిల్లా నాయకులు మద్దినేని రమేష్ గారు యూత్ కాంగ్రెస్ నాయకులు దొడ్డ వేణు గారు సీనియర్ నాయకులు తోటకు భద్రయ్య గారు అమ్మడుపూడి శ్రీనివాసరావు గారు చెన్నారపు లింగయ్య గారు గోద శ్రీను లాకు లక్ష్మణ్ శంకర్ నాదెండ్ల జగ్గయ్య గారు పాల్గొన్నారు.

## ఏదులాపురంమున్సిపాలిటీ ఎన్నికల్లో 30వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కొట్టెం శిరీష రంజిత్ రెడ్డి నామినేషన్ దాఖలు



ఖమ్మం రూరల్ ప్రజా జ్యోతి :రాష్ట్ర రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆశీస్సులతో క్యాంపు కార్యాలయ ఇంచార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి సూచనలతో ఏదులాపురం మున్సిపాలిటీ 30వ వార్డు కౌన్సిలర్ గా కొట్టెం శిరీష రంజిత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీలో భాగంగా నామినేషన్ దాఖలు చేశారు ఆమె పార్టీ శ్రేణులతో భారీ ర్యాలీగా డప్పు వాయిద్యాలతో ఆంజనేయ స్వామి ఆశీస్సులు అందుకొని జలగం నగర్ ఎంపీడీవో ఆఫీస్ నందు 30వ వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేశారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రజా పాలనలో ప్రతి ఒక్క పేదవాడికి న్యాయం జరుగుతుందని పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మంత్రి పరిపాలనలో ఖమ్మం జిల్లా ఏదులాపురం మున్సిపాలిటీని నెంబర్ వన్ స్థానంలో అభివృద్ధి పథంలో నడిపిస్తానని మంత్రి హామీ ఇచ్చారని ఆమె తెలిపారు 30వ డివిజన్ అభివృద్ధి కోసం ప్రజల సంక్షేమం కోసం ప్రజలకు ఏ అవసరమైన నిరంతరం అందుబాటులో ఉంటానని సంక్షేమ ఫలాలు అందరికీ అందే విధంగా తోడ్పాటునందిస్తానని ఆమె తెలిపారు 30వ వార్డు లోని ప్రజలు తమ అమూల్యమైన ఓటును కాంగ్రెస్ పార్టీ హస్తం గుర్తుపై వేసి అఖండ మెజార్టీతో గెలిపించాలని ఆమె అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో ఆమెతో పాటు కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు భూక్య సురేష్ నాయక్ మంగీలాల్ వెంపటి రవి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వందలాదిమంది కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు